1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 356 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 356 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 27 December 2025 PAGES : 8 PRICE : 3/-

## పాక్‌కు మరిన్ని కష్టాలు.. వైమానిక దళం ఏర్పాటుకు ఉగ్రసంస్థ ప్రణాళిక..




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 26)
అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) రెచ్చిపోతోంది. కొత్త ఏడాదిలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేలా ప్రణాళికలు చేసింది. ఇందులో భాగంగానే పాక్ సైన్యానికి పోటీగా వైమానిక దళం -మిగతా 2లో

## పాక్ అణ్వాయుధాలు కలవరపెడుతున్నాయి: అమెరికా వద్ద పుతిన్ ఆందోళన..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 26)
పాకిస్థాన్ అణ్వాయుధాల విస్తరణ గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఓసారి తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఆ దేశం అణ్వాయుధాల కలిగిన ఒక సైనిక కూటమని అమెరికా వద్ద ప్రస్తావించారు. రెండు దశాబ్దాల క్రితం పుతిన్- అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ మధ్య జరిగిన సంభాషణ తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ 2001-2008 నాటి వివరాలను బహిర్గతం చేసింది. పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని అణు కార్యక్రమాన్ని నాడు వారిద్దరు తీవ్ర సమస్యగా పరిగణించినట్లు ఆ పత్రాలను బట్టి స్పష్టమవుతోంది. 2001లో స్లోవేనియాలో జరిగిన -మిగతా 2లో

## వికసిత్ భారత్ లక్ష్యం..జెన్-జీ తోనే సాధ్యం: ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 26)
జెన్ జీ యువత ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వారి సామర్థ్యాలు, క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎవరు చిన్న, ఎవరు పెద్ద అనే విషయాన్ని వయసు నిర్ణయించదని.. మనం చేసే పనులు, సాధించే విజయాలే నిర్ణయిస్తాయని అన్నారు. చిన్న వయసులో కూడా ఇతరులు మన నుంచి ప్రేరణ -మిగతా 2లో

# మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 26)
స్పైడర్‌మ్యాన్ వంటి సూపర్ హీరోల కంటే మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సూపర్‌మ్యాన్ కంటే మన హనుమంతుడు గొప్పవాడని.. బ్యాట్‌మాన్, ఐరన్‌మ్యాన్ కంటే అర్జునుడు గొప్పయోధుడనే విషయాలను వివరించాలని చెప్పారు. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవరూ లేరని.. రామరాజ్యం గురించి తెలపాలన్నారు. తిరుపతిలో నిర్వహించిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో సీఎం మాట్లాడారు. అవతార్ సినిమా కంటే భారతం, రామాయణాలు గొప్పవని పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని చంద్రబాబు చెప్పారు. ఎవరు మంచివాళ్లో.. ఎవరు చెడ్డవాళ్లో వివరించాలని సూచించారు. దీనివల్ల పిల్లలకు మంచి, చెడుల మధ్య వ్యత్యాసాలు తెలుస్తాయన్నారు. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ ఎన్నో పురాణగాథలతో కూడిన సినిమాలు చేశారని గుర్తుచేశారు. వాటి ద్వారా చైతన్యం తెచ్చిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించారన్నారు. దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పేయీ గతంలో పునాదులు వేశారని.. ఇప్పుడు ప్రధాని మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో మనదేశం సూపర్ పవర్ కాబోతోందని చెప్పారు. మన దేశం, భారతీయత గురించి చర్చించేందుకు భారతీయ విజ్ఞాన సమ్మేళనం మంచి వేదికన్నారు. సంస్కృతి సంప్రదాయాలను నిలబెడుతూ.. దేశాభివృద్ధి కోసం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేస్తున్నారని చంద్రబాబు కొనియాడారు.

2047 నాటికి ప్రపంచశక్తిగా భారత్ : "మన దేశంలో నాలెడ్జ్‌కు కొదవలేదు. దేశాభివృద్ధిలో అనేక రంగాలు మిళితమై ఉన్నాయి. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. 2047 నాటికి ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుంది. మన దేశం పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారు. దశాబ్దకాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా.. భారత్‌లో మాత్రమే పెరుగుతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక వేతనాలను -మిగతా 2లో

## పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు: జార్జ్ బుష్ హయాంలోనే ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్

**2001-2008 మధ్య పుతిన్, జార్జ్ బుష్ మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణ బహిర్గతం**
**పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమని బుష్‌తో పేర్కొన్న పుతిన్**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 26)
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌ల మధ్య 2001 నుంచి 2008 మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ ఆ వివరాలను బహిర్గతం చేసింది. పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని అణు కార్యక్రమాన్ని ఆనాడు పుతిన్, జార్జ్ డబ్ల్యూ బుష్ తీవ్ర సమస్యగా -మిగతా 2లో

## నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు నారా భువనేశ్వరి శంకుస్థాపన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 26)
కృష్ణా జిల్లా నిమ్మకూరులో ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పర్యటించారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.6కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న 30 పడకల ఆస్పత్రికి ఆమె శంకుస్థాపన చేశారు. రూ.3.5 కోట్లతో నిర్మించిన బాలుర వసతి -మిగతా 2లో

## సంథాలీ భాషలో రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 26)
దేశరాజధాని దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంథాలీ భాషలో భారత రాజ్యాంగాన్ని ఆవిష్కరించారు. దేశంలో మనుగడలో ఉన్న అత్యంత ప్రాచీన భాషల్లో ఒకటైన సంథాలీని 2003లో 92వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చారు. ఝార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో గిరిజనులు ఈ భాషను మాట్లాడతారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. 'ఓల్ చికీ లిపిలో రాజ్యాంగం అందుబాటులోకి రావడం సంథాలీ ప్రజలకు గర్వకారణం. ఇది తమ మాతృభాషలో రాజ్యాంగాన్ని చదివి అర్థం చేసుకునే అవకాశం కల్పిస్తుంది' అని పేర్కొన్నారు. సంథాలీ భాషలో రాజ్యాంగాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేసిన కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ బృందాన్ని రాష్ట్రపతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ విలాస్ ఆర్వోబీ పనులు నిలిచిపోలేదు


కేంద్రమంత్రి పెమ్మసాని



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 26)
నగరంలోని శంకర్ విలాస్ ఆర్వోబీ పనులు నిలిచిపోలేదని.. కొనసాగుతున్నాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రైల్వేట్రాక్‌పై ఉన్న బ్రిడ్జి తొలగింపు ప్రక్రియ రెండు, మూడు వారాల్లో మొదలవుతుందని చెప్పారు. -మిగతా 2లో

## గ్రేటర్ విజయవాడతోనే భవిష్యత్తు

**ముఖ్యమంత్రికి ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె విజ్ఞప్తి**
**సానుకూలంగా స్పందించిన చంద్రబాబు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 26)
గ్రేటర్ విజయవాడను ఏర్పాటుచేసి ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు.. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో ముఖ్యమంత్రిని గురువారం కలిసి గ్రేటర్ విజయవాడపై నివేదిక సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనపై చర్యలు తీసుకోవాలని కోరారు. పెనమలూరు, మైలవరం, గన్నవరం నియోజకవర్గాల పరిధిలోని 75 గ్రామాల్లో చాలావరకూ ఇప్పటికే అనధికారికంగా నగరంతో కలిసే ఉన్నాయంటూ.. ఆ వివరాలను ముఖ్యమంత్రికి ఎంపీ శివనాథ్ చూపించారు. మహానగరంతో ప్రయోజనాలెన్నో గ్రేటర్ విజయవాడ సాకారంతో అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. విజయవాడను ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీల్లో.. చెత్త నిర్వహణ దారుణంగా ఉంది. డ్రైనేజీ కాలువలు, మురుగునీటి వ్యవస్థ, వర్షపు నీటి డ్రెయిన్లు లేవు. శివార్లలో జనాభా పెరుగుతున్నా సరైన తాగునీటిని అందించే పరిస్థితి లేదు. సరైన రహదారులు, వీధిదీపాలు, ఆధునిక మౌలికవసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం శివార్లలో అనధికార లేఔట్లు, రియల్ కార్యకలాపాలపై నియంత్రణ లేదు. అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయి. గ్రేటర్‌తో.. సరైన నిబంధనలు, మాస్టర్‌ప్లాన్‌తో నగరాభివృద్ధి చేసుకునే వీలు కలుగుతుంది. గ్రేటర్‌గా మారిస్తే.. పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్ హబ్‌లు, -మిగతా 2లో

## భారతీయ యువ సేవా సంఘ్ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా పేముల మోజీ







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 26)**

భారతీయ యువ సేవా సంఘ్ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా పేముల మోజీ నియమితులయ్యారు. ఒంగోలులోని అంబేద్కర్ భవనం నందు జరిగిన కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి శామ్యూల్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందరరేగా మద్దిశెట్టి శామ్యూల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, హెూం మంత్రిత్వ శాఖ, ఆర్ఎస్ఎస్ కు అనుబంధంగా భారతీయ యువ సేవా సంఘ్ పనిచేస్తుందని అన్నారు. 16 మంది కేంద్ర శాఖకు సంబంధించినటువంటి వ్యక్తులు బివైఎస్ఎస్ పార్టీకి పోషకులుగా ఉన్నారని తెలిపారు. నూతనంగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పెముల మోజీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో యువతను ముందుకు నడిపించడమే లక్ష్యంగా భారతీయ యువజన సేవా సంఘ పనిచేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్సిసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్, కోటేశ్వరరావు, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 26)**

మార్కాపురం పట్టణం శ్రీనివాస థియేటర్ వద్ద సిద్ధం కృష్ణవేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు, నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, శివ సింగ్, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి వర్ధంతి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 26)**

పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్లో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అయన అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం కాపునాడు వెలుగోలు కాశి, బండి సురేష్, మలిశెట్టి సందీప్, దాసరి మళ్లీ, ఐల వెంకటరామయ్య, శివ ప్రసాద్, రాజేష్, పిచ్చయ్య పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మన పురాణాల గురించి పిల్లలకు చెప్పాలి

భారతీయులు పొందుతున్నారు. గతంలో హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించా. దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నా. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చింది"అని సీఎం పేర్కొన్నారు.

**బ్రహ్మోస్ క్షిపణులకు ఎంతో డిమాండ్: కేంద్రమంత్రి జితేంద్రసింగ్**

దశాబ్ద కాలంగా స్టార్టప్‌లలో భారత్ దూసుకెళ్తోందని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అన్నారు. స్పేస్ ఎకానమీలో 8వ స్థానానికి చేరుకున్నామని చెప్పారు. ఐటీ, టెలికాం రంగాల్లో పెట్టుబడులను సరళతరం చేసినట్లు వివరించారు. భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 81వ ర్యాంక్ నుంచి 38వ ర్యాంక్‌కు చేరుకున్నాం. చంద్రుడిపై ప్రయోగాల్లో భారత్ ఘన విజయాలు సాధించింది. రక్షణరంగ ఎగుమతుల్లో గణనీయ వృద్ధి సాధించాం. మన బ్రహ్మోస్ క్షిపణులకు ఇప్పుడు ప్రపంచంలో ఎంతో డిమాండ్ ఉంది. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్లు అత్యధికంగా ఎగుమతి చేసిన దేశం భారత్. శాస్త్ర, సాంకేతిక రంగాలకు మోదీ హయాంలో బడ్జెట్ పెరిగింది. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నాం. కీలక ఖనిజాల విషయంలో ప్రైవేటు సంస్థలకూ అనుమతి ఇస్తున్నాం"అని జితేంద్రసింగ్ తెలిపారు.

**క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది: మోహన్ భాగవత్**

ప్రతి ఒక్కరూ స్వయంగా కర్తవ్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. విజ్ఞానశాస్త్రం, ధర్మశాస్త్రాల మధ్య వైరుధ్యమేమీ లేదని చెప్పారు. అనుభవంతో ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తామన్నారు. "సరైన మార్గంలో పయనిస్తే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద వంటివారు బోధించారు. మార్గం సరైనదైతే లక్ష్యాన్ని కచ్చితంగా చేరగలం. ప్రపంచం వేగంగా ముందుకెళ్తోంది.. పోటీపడాలంటే సాధన అవసరం. విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవడాలి. క్షమాగుణమే మనిషిని ఉన్నత స్థితిలో నిలుపుతుంది. మానసికంగా సంతృప్తి లేకపోతే ఎంతపొందినా సుఖం కలగదు. మనమంతా ఈ విశ్వానికి ఎంతోకొంత రుణపడి ఉంటాం" అని మోహన్ భాగవత్ అన్నారు.

## శంకర్ విలాస్ ఆర్వోబీ పనులు నిలిచిపోలేదు

పనులు ఒకవైపు పూర్తయిన తర్వాత.. మరోవైపు ప్రారంభమవుతాయని తెలిపారు. గుంటూరులో మీడియాతో పెమ్మసాని మాట్లాడారు. వ్యాపారులు కోరినట్లు ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం సాధ్యం కాదని.. అలా చేస్తే ఎక్కువ మంది నష్టపోతారన్నారు. స్థలాలు ఇవ్వని వ్యాపారుల నుంచి భూసేకరణ ద్వారా స్థలం సేకరిస్తామని చెప్పారు. దీనికోసం రూ.30కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.

## గ్రేటర్ విజయవాడతోనే భవిష్యత్తు

పర్యాటక పెట్టుబడులకు భారీగా అవకాశాలు పెరుగుతాయి. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

ప్రస్తుతం ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీసు, రవాణా, శాంతిభద్రతలు, విమానాశ్రయ నిర్వహణ వంటి అంశాల్లో ప్రొటోకాల్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటన్నింటికీ పరిష్కారం దొరుకుతుంది.

**ముఖ్యమంత్రి స్పందన**

గ్రేటర్ విజయవాడ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ 'ఈనాడు'కు తెలిపారు. వెంటనే గ్రేటర్ ప్రతిపాదనలపై దృష్టి సారించాలంటూ సీఎంఓ సిబ్బందిని ఆదేశించారన్నారు.

## పాక్‌కు మరిన్ని కష్టాలు.. వైమానిక దళం ఏర్పాటుకు ఉగ్రసంస్థ ప్రణాళిక..

ఏర్పాటు చేయడానికి సిద్ధపడింది. దీనిపై సామాజిక మాధ్యమాల్లో పలు పోస్టులు చేసింది. ఈ వార్త పాక్ అధికారులను భయపెడుతోంది.

2026లో ఈ వైమానిక దళం ఏర్పాటు చేస్తామని టీటీపీ ఓ ప్రకటనలో పేర్కొంది. సలీం హక్కానీ నాయకత్వంలో దీన్ని నడపనున్నట్లు తెలిపింది. దీంతో పాటు ప్రావిన్స్‌ల వారీగా మోహరింపులు, మిలిటరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మిలిటరీ కమాండర్లలతో కూడిన రెండు కొత్త పర్యవేక్షణ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. కశ్మీర్, గిల్గిత్- బాల్టిస్థాన్‌తో సహా మరికొన్ని ప్రావిన్స్‌లను తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్లాన్ చేస్తోంది. మిలిటరీ యూనిట్లలో నాయకత్వ మార్పులు కూడా చేపట్టింది.

2022 నవంబరులో పాక్ ప్రభుత్వంతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని టీటీపీ ముగించింది. ఆ తర్వాత నుంచి పాక్ భద్రతా దళాలు, పోలీసులు, అధికారులపై టీటీపీ వరుస దాడులకు పాల్పడుతోంది. ముఖ్యంగా ఖైబర్ పఖ్తుంఖ్వా, బలోచిస్థాన్ ప్రావిన్స్‌లలో కార్యకలాపాలు విస్తరించింది. అఫ్గానిస్థాన్ భూభాగం నుంచి టీటీపీ ఉగ్రదాడులకు పాల్పడుతుందని పాక్ అధికారులు ఆరోపిస్తున్నారు. అయితే, తాలిబన్ ప్రభుత్వం వీటిని ఖండిస్తోంది.

## పాక్ అణ్వాయుధాలు కలవరపెడుతున్నాయి: అమెరికా వద్ద పుతిన్ ఆందోళన..

ఓ సమావేశానికి పుతిన్, నాటి అమెరికా అధ్యక్షుడు బుష్ హాజరయ్యారు. ఈ క్రమంలోనే పాక్ అణ్వాయుధాల అంశంపై వీరు చర్చించారు. అణు కార్యక్రమాల నిబంధనలను ఉల్లంఘించిట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాల విషయంలో వ్యవహరించినట్లుగా.. పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని నాడు పుతిన్ (%ఆతిశిరిదీ%) ప్రశ్నించారు. "అది అణ్వాయుధాలు కలిగిన సైనిక కూటమి. అక్కడ ప్రజాస్వామ్యం లేదు. మిలిటరీ పాలనలో ఉంది. కానీ పశ్చిమ దేశాలు దానిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉంది" అని రష్యా అధ్యక్షుడు ఆక్షేపించారు. పాక్ పట్ల ఉదాసీనంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు లేవనెత్తారు. ఈ వ్యాఖ్యలతో బుష్ విభేదించలేదు. పాక్ అక్రమ అణు వ్యాపారంపై అమెరికా అధ్యక్షుడు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఇరాన్ అణు కార్యక్రమంలో పాక్ యురేనియాన్ని గుర్తించామని 2005లో జరిగిన మరో భేటీలో బుష్ వద్ద పుతిన్ ప్రస్తావించారు. పాక్ అక్రమ వ్యాపారాన్ని ఇది వెల్లడిచేసింది. ఈ ఉల్లంఘన కలవరపెట్టేదే అని పుతిన్ మాటలను బుష్ అంగీకరించారు.

నియంత్రణ వ్యవస్థలను దాటి ఈ ప్రమాదకర పదార్థం చేతులు మారడం గురించి వారు మాట్లాడుకున్నారు. పాక్ అణుపితామహుడు అబ్దుల్ ఖాదిర్ ఖాన్ కార్యకలాపాలు బయటపడిన తర్వాత ఆ దేశంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చామని నాడు బుష్ వెల్లడించారు. అలాగే ఖాన్‌తో పాటు అతడి అనుచరులను నిర్బంధించేలా చేశామన్నారు. కానీ.. ఈ అణు పదార్థాలు పాక్ (%ఆబిదిరిరీశిబిదీ%) నుంచి ఎవరికి చేరాయనే దానిపై మాత్రం స్పష్టత లేదని ఆ సందర్భంలో బుష్ తెలిపారు. ప్రజాస్వామ్య జవాబుదారీతనం లేని ప్రభుత్వాల చేతుల్లో అణ్వాయుధాలు అధికంగా ఉన్నాయని పుతిన్ పదేపదే లేవనెత్తగా.. ఆ సున్నితమైన పరిజ్ఞానం మరింత వ్యాప్తి చెందకుండా నిరోధించాల్సిన అవసరం ఉందని బుష్ సమర్థించినట్లు తాజాగా బయటపడిన పత్రాల్లో వెల్లడైంది. పాక్ అణ్వాయుధాలపై భారత్ కొన్నేళ్లుగా ఇదే తరహా ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఇదే విషయం రష్యా అధ్యక్షుడి మాటల్లోనూ దశాబ్దాల క్రితమే ప్రతిబింబించడం గమనార్హం.

## వికసిత్ భారత్ లక్ష్యం..జెన్-జీ తోనే సాధ్యం: ప్రధాని మోదీ

పొందేలా అనేక పనులు చేయవచ్చని 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమానికి హాజరైన బాలలకు ప్రధాని సూచించారు.తాత్కాలికంగా వచ్చే ఆకర్షణలు, పాపులారిటీకి లొంగిపోకుండా..దేశాభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తుల జీవితం నుంచి మంచి విషయాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. ఏ విషయంలో అయినా అనుమానాలు, సందేహాలు వచ్చినప్పుడు పెద్దవారిని సంప్రదించాలని సూచించారు. యువతే దేశానికి చోదక శక్తి అని.. దేశాభివృద్ధిలో రానున్న 25 సంవత్సరాలు చాలా కీలకమని పునరుద్ఘాటించారు. వారి కలలు, ఆకాంక్షలే భారతదేశ దశ, దిశలను నిర్ణయిస్తాయని అన్నారు. వాళ్ల అభిరుచులే దేశాభివృద్ధికి మార్గం చూపిస్తాయని చెప్పారు. యువత తాము సాధించే విజయాన్ని తమ విజయంగా కాకుండా దేశం సాధించిన విజయంగా భావించాలన్నారు. అదే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా తమ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

## పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు: జార్జ్ బుష్ హయాంలోనే ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్

పరిగణించినట్లు ఆ వివరాల ద్వారా తెలుస్తోంది.పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమి అని పుతిన్ ఒకసారి నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారని ఇది వెల్లడిస్తోంది. 2001లో స్లొవేనియాలో జరిగిన ఓ సమావేశానికి పుతిన్, బుష్ హాజరయ్యారు. ఈ క్రమంలోనే పాక్ అణ్వాయుధాల అంశంపై వీరిరువురూ చర్చించారు. అణు కార్యక్రమాల నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాల విషయంలో వ్యవహరించినట్లుగా పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని పుతిన్ ప్రశ్నించారు.

పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన సైనిక కూటమి అని, అక్కడ ప్రజాస్వామ్యం లేదని, మిలిటరీ పాలన ఉందని పుతిన్ పేర్కొన్నారు. కానీ పశ్చిమ దేశాలు పాకిస్థాన్‌పై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని ఆయన అన్నారు. ఈ అంశంపై మాట్లాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ అణ్వాయుధాల పట్ల ఉదాసీనంగా ఉండటంపై ఆయన పలు అనుమానాలు వ్యక్తం చేశారు.

పుతిన్ వ్యాఖ్యలతో బుష్ ఏకీభవించారు. అక్రమ అణు వ్యాపారంపై అమెరికా అధ్యక్షుడు బుష్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమంలో పాకిస్థాన్ యూరేనియాన్ని గుర్తించినట్లు 2005లో జరిగిన మరో సమావేశంలో బుష్ వద్ద పుతిన్ ప్రస్తావించారు. పాకిస్థాన్ అక్రమ వ్యాపారం కలవరపరిచే అంశమేనని బుష్ కూడా అంగీకరించారు.

అన్ని రకాలుగా ఉల్లంఘనలకు పాల్పడుతూ ప్రమాదకర పదార్థం చేతులు మారడంపై బుష్, పుతిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య జవాబుదారీతనం లేని ప్రభుత్వాల చేతుల్లో అణ్వాయుధాలు అధికంగా ఉన్నాయని పుతిన్ పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. దానిని బుష్ కూడా సమర్థించినట్లు ఆ పత్రాలు వెల్లడిస్తున్నాయి.

## నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు నారా భువనేశ్వరి శంకుస్థాపన

గృహాన్ని భువనేశ్వరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజాన్ని, దేశాన్ని లీడ్ చేసేలా ఉండాలని సూచించారు. స్కూల్ చదువు పూర్తిచేసుకునే సమయానికి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. చిన్నప్పుడు వేసవి సెలవులకు నిమ్మకూరు వచ్చేవాళ్లమని.. ఆర్టీసీ బస్సులో వెళ్లి పామర్రులో సినిమా చూసేవాళ్లమంటూ నాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవలు అందిస్తున్నామని చెప్పారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను సీఎం, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

## ఇసుక ఫ్రీ అన్నారు..... చివరికి వెంటాడి కేసులు పెడుతున్నారు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 26)**

ఇసుక ఫ్రీ అన్నారు.... చివరికి వెంటాడి కేసులు పెడుతున్నారు. 400 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి. దయచేసి మా బ్రతుకు మమ్మల్ని బ్రతకనివ్వండి. ఉచిత ఇసుక విధానం ఉంది కాబట్టే ఆ విధంగా రవాణా చేస్తూ బ్రతుకుతున్నాం. మా జీవితాలను బుగ్గిపాలు చేయవద్దు అంటూ శుక్రవారం ఒంగోలులో ట్రాక్టర్ యజమానులు నిరసన తెలిపారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలవుతున్నప్పటికీ ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో అందుకు విరుద్ధంగా అధికారులు నడుచుకుంటున్నారని వారు ఆరోపించారు.ఒంగోలులోని ఇసుక డిపో వద్దకు వెళ్లి తమకు న్యాయం చేయాలని కోరుతూ వారు నినాదాలు చేశారు. జరుగుమల్లి నుండి ఇసుకను తీసుకువచ్చి ఇక్కడ విక్రయాలు కొనసాగిస్తున్న యార్డ్ వారిని పట్టించుకోకుండా, తమనే టార్గెట్ చేస్తూ ఇసుక డిపో సిబ్బంది అదే పనిగా పోలీసులకు సమాచారం అందిస్తూ కేసులు బనాయింప చేస్తున్నట్లు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని, రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం ఉందా లేదా అన్న విషయాన్ని ప్రభుత్వం సైతం స్పష్టం చేయాలని శ్రీ వారాహి ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ వారు కోరారు. నిరసన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డి సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజేష్ కుమార్, సెక్రెటరీ పి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీ ఉప్పు రవితేజ, భూపతి శ్రీనివాసులు, పి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 27.12.25
శనివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మళ్ళీ వైసీపీ దే మున్సిపల్ చైర్మన్ పదవి

## ఏడు నెలల అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 26)

మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ పదవి మళ్లీ వైసీపీ దే. శుక్రవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ బాలమురళీకృష్ణ గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపల్ (తరువాయి 4లో...)

# మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు చిత్తశుద్ధితో సంయుక్తంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 26)

మత్తు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు నియంత్రణకు అధికారులు చిత్తశుద్ధితో సంయుక్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మత్తు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, నియంత్రణపై జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగింది. గంజాయి ఉత్పత్తుల నియంత్రణ, మహిళలపై నేరాల నియంత్రణలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ చెప్పారు. ఈ విషయంపై ఇటీవల కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి బాపట్ల జిల్లా ఎస్పీ ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. మూడో స్థానంలో రావడానికి అధికారులు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల భారిన యువత పడకుండా తప్పించగలిగామన్నారు. గుర్తించిన 71 ప్రాంతాలలో చిల్లచెట్ల తొలగింపు, సీసీ కెమెరాలు ఏర్పాటు, వినియోగంలో లేని భవనాలపై నిఘా ఉంచాలన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. గంజాయి వినియోగించే 71 ప్రాంతాలను పోలీసులు గుర్తించారన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు నియంత్రణపై చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. గంజాయి ఉత్పత్తులు పూర్తిగా అరికట్టామన్నారు. ఒడిస్సా ప్రాంతం నుంచి గంజాయి దిగుమతి సైతం అరికట్టామన్నారు. ఆ రాష్ట్రం నుంచి పనులపై జిల్లాకు వచ్చిన కూలీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, డీఎస్పీలు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## రాష్ట్ర సాంఘీక సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి





# పేదల ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, డిసెంబర్ 26)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా వైద్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఒంగోలు రిమ్స్‌లో వాటర్ సప్లై, ఎలక్ట్రిక్ మరమ్మత్తు పనులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కొండపి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ యూనిట్, ఐపీ బ్లాక్, మెయిన్ గేట్ నిర్మాణ పనులపైనా మంత్రి చర్చించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. సింగరాయకొండలో నిర్మించనున్న ఆయుష్ భవనాలకు మంత్రి స్థలాన్ని ఎంపిక చేశారు. నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి త్వరగా వీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అధికారులను ఆదేశించారు.



జిల్లా వైద్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి డాక్టర్ స్వామి



# జిల్లా అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి




## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 26)

జిల్లా అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్టీలు, దివ్యాంగుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అక్కడికక్కడే వాటికి ఆయన పరిష్కార మార్గం చూపారు. దివ్యాంగులు, ఎస్టీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తమ వంతు సహాయం అందించాలని కలెక్టర్ కోరారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. దివ్యాంగులు, ఎస్టీల హక్కులను గౌరవించాలన్నారు. మనం చేయగలిగినంత మేరకు సహాయం అందించాలన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్నన్నప్పటికీ ఆయా శాఖలకు జిల్లా అధికారులు లేకపోవడం ఏమిటన్నారు.




## జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 26)


జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలెక్టరేట్‌లో కలిసి మొక్కను అందించారు. అనంతరం సంబంధితశాఖ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## వంగవీటి మోహనరంగా చిత్రపటానికి నివాళులు









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 26)

మార్కాపురం పట్టణం కాపు భవన్ నందు జనసేన నాయకులు విజయరావు నరసింహారావు ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసి వారి జీతాన్ని త్యాగం చేసిన ఆ మహనీయుడిని స్మరించుకుంటూ, భవిష్యత్ లో యువత వారిని ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఫలాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, రఘుపతి శివ, మర్రి రమణ, తిరుపతయ్య, జనసేన జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, మట్టం శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, బెల్లంకొండ రామకృష్ణ, మిరియాల వాసవి, ఆకుల గురవయ్య, ఆకుల వెంకట్, ఆకుల గిరి,తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి శ్రీధర్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 26)

కనిగిరి మున్సిపల్ నూతన కమీషనర్‌గా పి శ్రీధర్ నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరి 11 మంది కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న కృషమోహన్‌రెడ్డి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా సెక్రటేరియట్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీధర్ నూతనంగా నియమితులయ్యారు. ఒకటి, రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

# మళ్లీ వైసీపీ దే మున్సిపల్ చైర్మన్ పదవి





వైసిపి సత్తా చాటి మున్సిపల్ చైర్మన్ పదవి చేపట్టింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో టిడిపి అధికారంలోకి వచ్చి వైసిపి కౌన్సిలర్లను తన వైపు తిప్పుకుని 24 మంది సభ్యుల అవిశ్వాస తీర్మానంతో తొలగించడం జరిగిందన్నారు. అవిశ్వాస తీర్మానంలో 24 మంది సంతకాలు చేయాల్సి ఉండగా కేవలం అవిశ్వాస తీర్మానంలో 19 మంది మాత్రమే ఓటు హక్కును వేయడం జరిగిందన్నారు. అవిశ్వాస తీర్మానం చెల్లదని మున్సిపల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేష్ కుమార్ గత వారం రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో బాలమురళీకృష్ణ బాధ్యతలు చేపట్టారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ వల్ల గట్టి చేదు అనుభవం ఎదురైందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మంచి పద్ధతిలో నడవాలని అన్నారు. లేకపోతే రాబోయే రోజులలో ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి, మాజీ జెడ్పిటిసి రంగారెడ్డి, నాయకులు గుంటక చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ సలీం, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

అన్ని శాఖలలో జిల్లా అధికారి పోస్ట్ కేటాయింపులు జరిగాయా, అవి ఖాళీగా ఉన్నాయా, పొరుగు జిల్లాల వారు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్నారా వంటి వివరాలపై అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. ఆయా శాఖలలో పనిచేస్తున్న అధికారుల హొదాలను వివరిస్తూ స్పష్టమైన సమగ్రమైన నివేదిక పంపాలన్నారు. ఏదైనా శాఖలకు జిల్లా అధికారి పోస్టు బాపట్లకు కేటాయింపులు జరగకపోతే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 26)

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ సందరరేగా జనవరి 4వ తేదీన బహిరంగ సభ లో ఎక్కువ సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటనపల్లి శ్రీనివాసులు కోరారు ఈ సందర్భంగా ప్రచార జాతర చీమకుర్తి వచ్చిన సందర్భంగా కార్మికులను ఉద్దేశించి గంటనపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. స్వాతంత్రం అనంతరం కార్మిక వర్గం ఎన్నడూ లేనంత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది కార్మిక హక్కులను ఉద్యమాలను అణచివేస్తుంది. ధరలు ఆకాశాన్ని తాకుతూ జీతాలు పాతాళంలో ఉన్నాయి ఒక వైపు అదాని అంబానీ కార్పొరేట్ల ఆస్తులు 100 రెట్లు పెరుగుతున్నాయి. రైతుల పంటలకు మద్దతు ధర లేదు. నిరుద్యోగం పెరుగుతుంది, విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో లేదని, సామాజిక న్యాయం లేదని, ఈ విధానాల మీద మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపొందించినున్నారని ఈ సందర్భంగా జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలో సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, మండల కన్వీనర్ సేలం ఆదినారాయణ, బిందె ఆంజనేయులు, శంకర్ వెంకయ్య, నాగరాజు, బ్రమ్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు చిత్తశుద్ధితో సంయుక్తంగా పనిచేయాలి



## రాష్ట్రంలో మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 26)

రాష్ట్రంలో మత్స్య సంపద పెంపునకు, మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం కింద మత్స్యకారులకు తూర్పునాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఆయన వలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాలవీరాంనేయస్వామి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ మత్స్య సంపద పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడు మంది సంప్రదాయ మత్స్యకారులకు ఒక్కొక్క యూనిట్ 2లక్షల 43వేల రూపాయల విలువైన వలలను అందించడం జరిగిందన్నారు. త్వరలోనే మత్స్యకారులకు బోట్లు, ఇంజన్లు కూడా అందజేయనున్నట్టు ఆయన తెలిపారు. మత్స్యకారులకు 50 సంవత్సరాలకు పింఛన్ అందిస్తున్నామన్నారు. మత్స్యకారులు తమ ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు. సీ ఫీడ్ ద్వారా మత్స్యకారులు ఆదాయం పొందాలన్నారు. 40శాతం రాయితీపై త్వరలో మత్స్యకారులకు ఆటోలు అందచేస్తామని చెప్పారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 26)

ప్రకాశం జిల్లా కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలను రాంనగర్ 1వ లైన్ నందు వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్‌తో పాటు పలువురు కాపు సంఘ నాయకులు మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాపు సోదరులతో కలిసి నగరంలో ద్విచక్ర వాహన ర్యాలీని చేపట్టారు. మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ తో పాటు పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. కాపుల సంక్షేమమే లక్ష్యంగా కాపు సంఘం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాపులకు తగిన ప్రాధాన్యత కల్పించడంతోపాటు రాజకీయాల్లో సముచిత స్థానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, తంజావూరి శ్రీనివాసమూర్తి, నాగిశెట్టి బ్రహ్మయ్య, కాపు సంఘం నాయకులు మంత్రి శ్రీనివాసరావు, తోటకూర వెంకట్రావు, సుంకర సాయిబాబా, కొల్లా రఘు, అయినాబత్తిన గోపికృష్ణ, యాలం వెంకటేశ్వరరావు, డాక్టర్ నారపుశెట్టి శ్రీనివాసరావు, నరసింహరావు, జేష్ఠ శ్రీనివాసరావు, నారపుశెట్టి రామ్మోహన్‌రావు, నరహరి సాంబయ్య, వల్లంశెట్టి హనుమంతరావు, మేకల నారాయణ, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు, చింతలపల్లి నారాయణ, రావెళ్ళ రాఘవ, శేఖర్, శెట్టి సుబ్రహ్మణ్యం, శెట్టి పాపారావు, రావెళ్ళ ఆంజనేయులు, ఉంగరాల మురళి, ఇందుర్తి మారుతిరావు, పసుపులేటి రమేష్, టీకొట్టు రంగయ్య బృందం, పసుపులేటి మురళి బృందం, దండే అనిల్ బృందం, వుమ్మిడిశెట్టి శ్రీనివాసరావు బృందం, వల్లంశెట్టి ఆంజనేయులు బృందం, ఆర్ యస్ నాయుడు, రాయని సుధాకర్, బృందం, పగిడి రాములు బృందం, అయినాబత్తిన గోపికృష్ణ బృందం, పోకల సుబ్బారావు బృందం, ఇందుర్తి రఘు బృందం, శ్రీపతి పేరయ్య బృందం, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసి బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో విస్తృత తనిఖీలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 26)

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్ (పేలుడు పదార్థాలు కనుగొనేందుకు జాగిలం, చీత), బాంబు స్క్వాడ్‌తో పాటు పోలీస్‌లు పాల్గొన్నారు. ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, పార్శిల్ సెంటర్లలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అనుమానాస్పద వస్తువులు, అపరిచిత లగేజీలను గుర్తించేందుకు బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. అనుమానం కలిగిన ప్రయాణీకుల బ్యాగులను ప్రత్యేకంగా తెరిపించి చెక్ చేశారు. అనుమానాస్పద పార్శిళ్లు కనిపించిన వెంటనే లేదా గుర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పటిష్టమైన భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ తనిఖీలలో ఆర్ ఎస్సై ప్రసాద్, డాగ్ హ్యాండ్లర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# దైవ సంకల్పమే నాకు దాతృత్వం అలవర్చింది

## జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తాతపూడి దేవస్థానం వెల్లడి





(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 26)

దేవుని సంకల్పమే నాకు దాతృత్వాన్ని అలవర్చిందని జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తాతపూడి దేవ సహాయం అన్నారు. శుక్రవారం వెలిగండ్ల మండలంలోని గోకులం గ్రామంలో జార్జి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన దైవ సేవకులకు బట్టల పంపిణీ కార్యక్రమం సందరరేగా ఏర్పాటు చేసిన స్తుతి కూడికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2025వ సంవత్సరం అంతట్లో 12 మాసాలుగా ట్రస్ట్ ద్వారా అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు రోగులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా ఈ ఏడాది రూ.5.78 లక్షలు ఉపయోగించినట్లు తెలిపారు. నా అభివృద్ధికి నా స్నేహితులే పెద్దపీటని కొనియాడారు. తన తండ్రి జార్జి పేరుతో ఈ మెమోరియల్ ప్రారంభించి అనేక మందికి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వెనక నా కుటుంబం అండదండలు, నా తల్లిదండ్రులు, నా తోబుట్టువులు, అన్నదమ్ములు, దీవెనలు నాకు మెండుగా ఉన్నాయన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని రెండు విడతలగా దాదాపు 150 మంది పాస్టర్లకు సేవకులకు బట్టలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేక్ను కట్ చేసి కార్యక్రమం ప్రారంభించారు. వెలిగండ్ల మండల వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల పాస్టర్లు, దైవ సేవకులు, పరిచారకులు, దైవజనులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత 18వ మహాసభల సందర్భంగా జనవరి 4న విశాఖలో జరిగే బహిరంగ సభకు తరలిరండి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 26)

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు ఈ నెల 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా మహాసభల ముగింపు రోజు 4న విశాఖలో జరిగే కార్మిక ర్యాలీ, బహిరంగ సభకు ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని సీఐటీయూ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పిలుపు నిచ్చారు. విశాఖలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జరుగుతున్న జీబు జాతా శుక్రవారం మధ్యాహ్నం సింగరాయకొండ నుండి పొన్నలూరు వెళ్తూ కందుకూరు ఆర్టీసీడిపో వద్ద కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సిఐటియు ప్రకాశం జిల్లా నాయకులకు సీఐటీయూ నెల్లూరు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఎస్ఏ గౌస్, రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, సిఐటియు కందుకూరు పట్టణ కన్వీనర్ జి రమేష్, వలేటివారిపాలెం మండల కో కన్వీనర్ ఎస్‌డి గౌస్ బాషా, సిఐటియు కరేడు ఉద్యమ నాయకులు సాయి మల్లికార్జున, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. జాతాను ఉద్దేశించి కాలం సుబ్బారావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు జీతాలు పెంచం. జీవితాంతం పనులు చేసినా పర్మినెంట్ చేయం. విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మేస్తాం లేదా మూసేస్తాం. పెన్షన్‌ను నామమాత్రం చేస్తాం. లేబర్ కోడ్స్ పేరుతో బ్రిటిష్ కాలం నుండి సాధించుకున్న హక్కులను తొలగిస్తాం. సంఘాలు పెట్టనివ్వం. సమ్మెలు చేయ నివ్వం. అనే తప్పుడు విధానాలు అమలు చేస్తున్నవి. మరోవైపున వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసింది. వ్యవసాయ కార్మికుల పొట్టలు కొట్టింది. విద్యుత్ సవరణ చట్టం ద్వారా ఆ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. విత్తన చట్టం ద్వారా రైతాంగానికి నష్టం తేనున్నది. మతోన్మాద విధానాల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నదన్నారు. అందుకే రాబోయే కాలంలో కార్మిక కర్షక ఐక్యతతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను త్రిప్పి కొట్టటమే సిఐటియు అఖిల భారత మహాసభల ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అందుకే జనవరి 4న విశాఖ సభకు అధిక సంఖ్యలో కార్మికులు రావాలని కోరారు. ఈ జాతాలో సీఐటీయూ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా ఆఫీస్ బేరర్లు టి రాము, బంకా సుబ్బారావు, ఎస్‌డి భాషా, తదితరులు పాల్గొన్నారు

# చెరుకూరి థెరిస్సమ్మ మూడో వర్ధంతి

## నివాళులర్పించిన ఆదిమూలపు సురేష్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 26)


మార్కాపురం జార్జి అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో తన మాతృమూర్తి చెరుకూరి థెరిస్సమ్మ మూడవ వర్ధంతి సందరరేగా ఆమెకు నివాళి అర్పించిన మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మా అమ్మ మార్కాపురం గర్ల్ హైస్కూల్ మొట్టమొదటి హెచ్‌ఎంగా చేశారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించటం తద్వారా వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి విద్యను చేరువ చేసిన గొప్ప విద్యావంతురాలుగా, జార్జి విద్యా సంస్థలను మార్కాపురం, వెనక బడిన పశ్చిమ ప్రకాశానికి ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో జార్జి విద్యాసంస్థలు స్థాపించటం జరిగిందని, ఆ క్రమంలో బడుగు, బలహీన వర్గాలకు తమ విద్యాసంస్థల ద్వారా ప్రయోజనం చేకూరుతుందని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్వర్గీయ చెరుకూరి థెరిస్సమ్మ 3వ వర్ధంతి పురస్కరించుకొని మార్కాపురంలోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా సమాధి వద్ద నివాళులు అర్పించిన సురేష్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జార్జి విద్యాసంస్థల ద్వారా పేదలకు ఉన్నత విద్యను మరింత చేరువ చేస్తామన్నారు. జార్జి విద్యాసంస్థల పై ఈ ప్రాంత ప్రజలు చూపుతున్న అభిమానానికి కృత్ఙతలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ రాజబాబు, డీన్ డాక్టర్ మస్తానయ్య, పాస్టర్ ఆంద్రుస్, వివిధ దైవజనులు, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో వంగవీటి రంగా వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 26)
వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వంగవీటి రంగ వేసిన బాట ఎంతో మందికి సూర్తే అని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు కన్వీనర్ దోమకల వెంకటేశ్వర్లు, ఎర్రగొండపాలెం మండల కన్వీనర్ ముసలారెడ్డి. నియోజకవర్గ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా పాఠశాలకు మైక్ సెట్‌ను బహూకరించిన ఆకుపాటి





(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 26)
పామూరు పట్టణం నందు శుక్రవారం స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37 వర్ధంతి కార్యక్రమాన్ని ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జడ్పీ హైస్కూల్‌కు మైక్ సెట్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్ వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆకుపాటి మాట్లాడుతూ మోహనరంగా సేవలు ఎప్పటికీ మర్చిపోలేని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కోటిరెడ్డి, స్కూల్ చైర్మన్ గుత్తి కొండయ్య, మహేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం చట్టారీత్యా నేరం సీఐ ఎం శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 26)
బాల్యవాహం చట్టరీత్యా నేరమని సీఐ ఎం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్వహించడం చట్ట వ్యతిరేకమనే వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందరరేగా సిఐ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయికి, 21 సంవత్సరాలు కంటే తక్కువ ఉన్న అబ్బాయికి వివాహం చేయడం పూర్తిగా చట్టరీత్యా నేరం అని ఆయన అన్నారు. బాల్య వివాహం చేయించే పూజారి, మౌలానా, చర్చి ఫాదర్, శిక్షార్హులు. పెళ్లి చేసిన ఏ ఇతర మత పెద్దలైనా శిక్షించబడతారన్నారు. బాల్య వివాహాలకు సేవలందించే క్యాటరింగ్ బ్యాండ్, టెంట్ హౌస్ వ్యక్తులకు ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు మరెవరికైనా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, 1లక్ష రూపాయల జరిమానా వేయించబడునన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే 112, బాలల సంరక్షణ హెల్ప్ లైన్ 18001027222,1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జిలాని భాష, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ వారియర్స్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 26)
జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఎన్‌హెచ్ 544-డీ పైన పెద్దారవీడు ఎస్ఐ వి సాంబశివయ్య వారి సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలు, రోడ్ సేఫ్టీ వారియర్స్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలలో అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. రోడ్ల మీద వాహనాల్లో ప్రయాణం చేసే ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తగా ప్రయాణం చేయాలని, ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో వెనక కూర్చున్న వ్యక్తితో సహా హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగంగా వాహనాలు నడపటం, మైనర్లు వాహనాలు నడిపిన ఎడల మైనర్ల తోపాటు ఆ వాహనం అప్పగించిన వ్యక్తులు కూడా శిక్షార్హులవుతారని తెలపడం జరిగింది. రాంగ్ రూట్లో ప్రయాణం చేయడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని అలా ఉల్లంగించిన ఎడల చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరని అధిక మోతాదులో జరిమానాలు విధించబడతాయని తెలపడం జరిగింది. అంతేకాకుండా ఈరోజు హెల్మెట్ లేకుండా మరియు అతివేగంగా వాహనాలు నడిపిన వాహనదారులపై భారీ మొత్తంలో జరిమానాలు విధించడం జరిగింది. ఇక మీదట కూడా ఇలాంటి స్పెషల్ డ్రైవ్లు కంటిన్యూ అవుతూ ఉంటాయని కావున వాహనదారులు అందరు కూడా తగిన జాగ్రత్తలతో తగిన ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ వాహనాలను నడపాలని సూచించారు.

# తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 26)
చీమకుర్తి తహశీల్దార్ కార్యాలయం నందు సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్, చీమకుర్తి, పార్టీల రాజకీయ ప్రతినిధులతో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2002 ఓటర్ లిస్టులోని పేర్లు, ప్రస్తుతం ఉన్న 2025 ఓటర్ లిస్టు పేర్లను ప్రతి బూత్ లెవెల్ అధికారి మ్యాపింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం 70% వరకు మాపింగ్ పూర్తయ్యింది. మ్యాపింగ్ చేసిన వారికి యాడ్ ప్రోజినీ చేయాలి. బూత్ లెవెల్ అధికారులు, ఇప్పటి వరకు యాడ్ ప్రోజినీని 69% వరకు చేసియున్నారు. ప్రస్తుతం కలర్ ఓటరు జాబితాలోని పేర్లు, రిలేటివ్ పేరు, మొబైల్ నెంబర్, రిలేషన్ టైపు, హౌస్ నెంబరు, డేట్ అఫ్ బర్త్, తప్పులు, బ్లాక్, వైట్, స్మాల్ ఫొటోస్, పూర్ క్వాలిటీ ఇమేజేస్, నాన్ హ్యూమన్ ఫొటోస్, ఫోటోలు సరిగా లేని వాటిని గుర్తించమని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఈ రెండు పనులను బూత్ లెవెల్ అధికారులు చేస్తున్నారని ఏఈఆర్ఓ సమావేశం నందు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, సంతనూతలపాడు తహశీల్దార్ యస్ యల్ నారాయణరెడ్డి, మద్దిపాడు తహశీల్దార్ వి ఆదిలక్ష్మి, నాగులుప్పలపాడు తహసీల్దార్ కె ప్రవీణ్ కుమార్, ఎలక్షన్ ఉప తహసీల్దార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలుగుదేశంపార్టీ ప్రతినిధి గొల్లపూడి సుబ్బారావు, వైయస్ఆర్సీపీ ప్రతినిధి పి వెంకటేశ్వర్లు, సిహెచ్ శేషు, సిపిఐ(యం) ప్రతినిధి పి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.





# పర్యాటక రంగం అభివృద్ధికి రహదారుల అనుసంధానించాలి







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 26)
పర్యాటక రంగం అభివృద్ధికి తీర ప్రాంతంలోని రహదారులను జాతీయ రహదారికి అనుసంధానించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా బాపట్ల, చీరాల, వేటపాలెం మండలాలలోని పొట్టి సుబ్బయ్య పాలెం, వాడరేవు, పాండురంగాపురం తదితర గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. తీర ప్రాంతాలలో ఒక కిలోమీటర్ మేర ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పట్టా భూములపై స్పష్టమైన వివరాలు నివేదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అందుకు సంబంధించిన మ్యాప్‌లు సిద్ధం చేయాలన్నారు. 167 ఏ జాతీయ రహదారికి అన్ని రహదారులను అనుసంధానించడం ద్వారా పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న ఆర్ అండ్ బి రహదారులు, పంచాయితీ రాజ్ రహదారులు, ప్రభుత్వ అతిథి గృహాలు, బీచ్ ల వద్ద ప్రభుత్వ భూముల వివరాలను ఇవ్వాలన్నారు. మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. పొట్టి సుబ్బయ్య పాలెం నుంచి వాడరేవు వరకు ఒక క్లస్టర్ గాను, వాడరేవు నుంచి పాండురంగాపురం వరకు రెండో క్లస్టర్ గా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. హైదరాబాద్ సిటీ నుంచి ప్రజలు అత్యధికంగా బాపట్ల జిల్లాలోని బీచ్ లకు పర్యాటకులు అధికంగా వస్తున్నారని సర్వేలో తేలిందన్నారు. ఈ క్రమంలో రహదారులను మరింత అభివృద్ధి చేస్తే పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లా దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, ఆర్అండ్‌బి డిఈ అరుణకుమారి, పిఆర్ డిఈ రాజన్ బాబు, తహసిల్దార్లు, ఇంజినీర్లు, సర్వేయర్లు, తదితరులు ఉన్నారు.

# పేదలకు అండ సిపిఐ జెండా



**స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర**
**నిత్యం పేదలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళల పక్షాన ఎన్నో పోరాటాలు, ఎన్నో విజయాలు**
**లక్షలాదిమంది పేదలకు భూమిని పంచిన ఘన చరిత్ర ఎర్రజెండా దే**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ**
**ఘనంగా జిల్లా వ్యాప్తంగా సిపిఐ శతవార్షిక ముగింపు కార్యక్రమాలు**
**పలు ప్రాంతాలలో సిపిఐ 100 సంవత్సరాల పైలాన్ ఆవిష్కరణ**
**ఎర్రజెండాలు ఎగురవేత**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 26)**

సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాలలో సిపిఐ 100 సంవత్సరాల పైలాన్ ను ఆవిష్కరించారు. ఎర్రజెండాలు ఎగురవేశారు. ఒంగోలులో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ సీనియర్ నాయకులు కారుమూడి నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అలాగే నెల్లూరు బస్టాండ్ సెంటర్లో సిపిఐ 100 సంవత్సరాల పైలాన్‌ను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఆవిష్కరించి జెండా ఎగరవేశారు. అలాగే అద్దంకి బస్టాండ్ సెంటర్లోని ముఠా వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద పుట్టపర్తి సీనియర్ రాష్ట్ర నాయకులు కందుకూరి సుభాన్ నాయుడు జెండాను ఇగురు వేశారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కె నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. అలాగే దత్తాత్రేయ కాలనీలో పార్టీ నాయకులు లక్ష్మయ్య సిపిఐ జెండాను ఎగరవేశారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ సిపిఐజి 100 సంవత్సరాల, పోరాటాల, త్యాగాల, విజయాల చరిత్ర అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో స్వాతంత్రం కోసం కీలక పాత్ర పోషించింది సిపిఐ అన్నారు. స్వతంత్ర అనంతరం స్వతంత్ర ఫలాలు అందరికీ దక్కాలని పేదల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. దున్నేవాడికే భూమి దక్కాలని నినాదంతో అనేక ఉద్యమాలు చేసి పేదలకు లక్షలాది భూములు పంచిన చరిత్ర ఎర్ర జెండాకే దక్కుతుందన్నారు. కార్మిక చట్టాలు, మహిళలకు రక్షణ చట్టాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం, వ ృద్ధులకు పింఛన్లు వంటి అనేక చట్టాలు, పథకాలు వచ్చాయంటే వాటి వెనుక సిపిఐ అలుపెరుగని పోరాటాలు, ఎందరో త్యాగధనుల త్యాగాలు దాగి ఉన్నాయన్నారు. అధికారంలో లేకపోయినప్పటికీ 100 సంవత్సరాలు సిపిఐ పూర్తి చేసుకున్నదంటే దానికి ప్రధాన కారణం ప్రజల కోసం పోరాటాలు, ప్రజల మధ్యన పోరాటాలు, ప్రజలతో కలిసి పోరాటాలు సాగించడమే కారణమన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంతో ఎటువంటి సంబంధం లేని బిజెపి నేడు దేశంలో పాలన సాగిస్తుందన్నారు. అందుకే వారు ప్రజలను మరిచి దేశ సంపదను అంబానీ, ఆదానీలకు దోచిపెడుతున్నారన్నారు. బిజెపి పాలనకు చరమగీతం పాడవలసిన సమయం ఆసన్నమైంది అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల పక్షాన పోరాటాలు చేసే సిపిఐ ఉద్యమాలకు మద్దతుగా నిలిచి పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లూరి మురళి, ముత్తన అంజయ్య, ఉప్పుటూరి ప్రకాష్‌రావు, జి పిచ్చియ్య, కైలా అజయ్, మధు, రమేష్, ముఠా కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, వెంకట్రావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో 25 షాపులు ఖాళీ చేయాల్సిందే మునిసిపల్ అధికారుల ఆదేశం



**అనధికార కట్టడాలు కూల్చివేత**
**40 సంవత్సరాలుగా షాపులు నడుపుకుంటున్న నిర్వాహకులు**
**రూ.3.50 కోట్ల బకాయిలే కారణం**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 26)**

ఒంగోలులోని నెల్లూరు బస్టాండ్ వద్ద గల 25 మునిసిపల్ లీజు షాపులను ఖాళీ చేయాల్సిందేనని మునిసిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. షాపులకు విద్యుత్తును నిలిపివేశారు. అనధికార కట్టడాలను కూల్చివేశారు. ఖాళీ చేసేందుకు గడువు ఇవ్వాలని షాపులు లీజుకు తీసుకున్న వారు అధికారులు కోరగా అధికారులు ససేమీరా అన్నారు. దీంతో నెల్లూరు బస్టాండ్ ప్రాంతంలో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గత 40 సంవత్సరాలుగా నెల్లూరు బస్టాండ్ లోపల 25 మున్సిపల్ షాపులను పేదలు లీజుకు తీసుకొని వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. అయితే వీరి గడువు 25 సంవత్సరాలు మాత్రమే. బాకీలు పేరుకుపోయాయి. షాపుల యజమానులు తాము బకాయిని చెల్లించలేమని కోర్టును ఆశ్రయించారు. అధికారులు నెల రోజులు ముందే నోటీసులు ఇచ్చి ఖాళీ చేయాలని పేర్కొన్నారు. అయినప్పటికీ షాపుల యజమానులు ఖాళీ చేయకపోవడంతో మునిసిపల్ అధికారులు షాపులను ఖాళీ చేయించేందుకు ఉపక్రమించారు. అనధికారకంగా కట్టిన కట్టడాలను కూల్చి వేశారు.

**రూ.3.50 కోట్లు బకాయి...** 25 షాపులకు సంబంధించి రూ.3.50 కోట్లు బకాయిలు ఉన్నట్లు మునిసిపల్ శాఖ ఆర్వో ఈ సందర్భంగా పేర్కొన్నారు. షాపుల లీజు కేవలం 25 సంవత్సరాలు మాత్రమే ఉంటుందని, వీరి గడువు 2010తోనే ముగిసిందని తెలిపారు. ఆ తర్వాత ఖాళీ చేయమంటే వారు కోర్టును ఆశ్రయించారన్నారు. ఎంతకీ బకాయిలు కట్టకపోవడంతో నెల రోజుల క్రితమే నోటీసులు అందించామన్నారు. ఇప్పుడు వచ్చి ఖాళీ చేయమంటే డబ్బులు కట్టకుండా, ఖాళీ చేసేందుకు సమయం కావాలని వ్యాపారులు అడుగుతున్నారన్నారు. ఆక్షన్ ద్వారా తిరిగి షాపులను పొందవచ్చని పేర్కొన్నారు. నిర్మించిన షాపులు జోలికి వెళ్లకుండా, అక్రమంగా నిర్మించిన కట్టడాలు మాత్రమే కూల్చి వేస్తున్నామని తెలిపారు.





# జనవరి 15వ తేదీలోపు పనులన్నీ పూర్తి చేయాలి

**ఎంపీడీవో డాక్టర్ పి సుజాత**



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 26)**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పల్లె పండగ 2.0 సంబంధించి 38 పశువుల షెడ్లు 80 లక్షల రూపాయలు పనులను మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. జనవరి 15వ తేదీ లోపు అన్ని పనులను పూర్తి చేయగలరని ఉపాధి సిబ్బందితో తెలిపారు. అదే విధంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సంబంధించి ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మాణం కోసం మండలంలో 553 మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. ఇంకుడు గుంతలను కూడా త్వరగా పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో కనీసం రైతు కూలీలు 50 మంది చేత పనులు చేయించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, టిఏలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# వంగవీటి రంగాకి ఘన నివాళి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 26)**

మండల కేంద్రమైన పొన్నలూరులో జేఏసీ నియోజకవర్గ నాయకులు తాటి యల్లమంద ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రంగ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యల్లమంద మాట్లాడుతూ పేదలు బడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రజల్లో ఆయనకు ప్రత్యేక స్థానం తెచ్చిపెట్టేయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# కంభం నూతన ఎస్ఐ శివకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ ముస్లింలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 26)**

కంభం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శివకృష్ణారెడ్డి స్థానిక టీడీపి ముస్లిం మత పెద్దలు, టీడీపీ యువ నాయకులు మరియు ఎన్నారై సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఎస్ఐ శివకృష్ణారెడ్డి విధి నిర్వహణలో విజయవంతం కావాలని, మండల ప్రజలందరికీ అండగా నిలుస్తూ ఆదర్శవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ అల్లాను వేడుకుంటూ ప్రత్యేక దువా నిర్వహించారు. అనంతరం టీడీపీ ఎన్నారై సభ్యులు సయ్యద్ రఫీ మరియు సీనియర్ మైనార్టీ నాయకులు రెహమాన్ ఆధ్వర్యంలో మత పెద్దలు, యువ నాయకత్వం ఎస్ఐ ని కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు మత సామరస్యానికి పోలీసు యంత్రాంగానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందరరేగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ షేక్ బాబు, గర్ల్స్ స్కూల్ చైర్మన్ ఎస్‌డి మాస్, టీడీపీ బూత్ కన్వీనర్ సయ్యద్ సాహిం, ముస్లిం మైనారిటీ కార్యదర్శి మహబూబ్ భాష, మైనారిటీ నాయకులు అల్లా బకర్, రిటైర్డ్ ఉద్యోగి మొగల్ బేక్, టిడిపి యువ నాయకులు షైక్ అశ్వక్ మరియు డాక్టర్ సాహిత్ దిలావత్ వంటి ప్రముఖులు పాల్గొని ఎస్ఐ నాయకత్వంలో కంభం మండలం ప్రశాంతంగా విరజిల్లాలని కోరారు.

# రహదారుల ప్రమాదాలను పూర్తి స్థాయిలో అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 26)

రహదారుల ప్రమాదాలను అధికారులు పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. రహదారుల భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. రహదారుల భద్రతా చర్యలు లేకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదాలు తరచూ నమోదయ్యే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విరివిగా నిర్వహించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురైతే బాధిత కుటుంబాల పరిస్థితి ఎలా ఉంటుందో గుర్తించాలన్నారు. 25 శాతంగా ప్రమాదాలు నివారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి అధికారులు పనిచేయాలన్నారు. 2025వ సంవత్సరంలో 514 రోడ్డు ప్రమాదాలు బాపట్ల జిల్లాలో నమోదు అయ్యాయన్నారు. అత్యధికంగా రాత్రి ఆరు నుంచి 9 గంటల వరకు జరుగుతున్నాయన్నారు. ఆ ప్రమాదాలలో 263 మంది మృతి చెందితే, 469 మంది క్షతగాత్రులయ్యారని తెలిపారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోతుంటే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. గత ఏడాదితో పోలిస్తే 11 శాతం రహదారి ప్రమాదాలు పెరగడంపై ఆరా తీశారు. నివారణ చర్యలలో జాప్యం ఉండరాదన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆ ప్రాంతాలను పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు, జాతీయ రహదారుల ఇంజినీర్లు, శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. జాతీయ రహదారుల వద్ద 15 బ్లాక్ స్పాట్స్, ఇతర రహదారులపై 84బ్లాక్ స్పాట్స్ గుర్తించగా రహదారి భద్రత చర్యలు నిరంతరం చేపట్టాలన్నారు. ప్రతి వాహనానికి రిఫ్లెక్టర్ స్టిక్కర్లు వేయించాలన్నారు. ఆ ప్రాంతాలలో నెల రోజుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు రహదారుల భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలను జాతీయ రహదారిపైకి అనుమతించరాదన్నారు. జాతీయ రహదారులకు సంబంధించిన వాహనాలను పోలీసుల పర్యవేక్షణలో ఉంచాలన్నారు. రహదారుల ప్రమాదాల నివారణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. ముఖ్యంగా రాత్రి 12 నుంచి తెల్లవారుజాము 4 గంటల వరకు ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 89 ప్రమాదాలు నమోదు కాగా, బాపట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 50 కేసులు నమోదయాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇప్పటికే రూ. 1.66 కోట్లు మేర వాహన చోదకులకు జరిమానాలు విధించామని వివరించారు. అత్యధికంగా రాత్రి ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు రహదారుల ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆ సమయాల్లోనే 136 కేసులు నమోదయాయని వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పోలీసుల పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. రహదారుల భద్రత కొరకు జిల్లా వ్యాప్తంగా తొమ్మిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వీరంతా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, ఆర్ అండ్ బి డిఈ అరుణకుమారి, డీఎస్పీలు, జాతీయ రహదారుల అధికారులు అనిల్ కుమార్‌రెడ్డి, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 26)

మండలంలో నద్దిమల్లాపురం అంగనవాడి కేంద్రం నందు గురువాజిపేట సెక్టార్ సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి పార్వతి మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన పై "బాల్య వివాహ ముక్తి భారత్" శుక్రవారం నుండి 100 రోజులు గ్రామములో తల్లిదండ్రులకుఅంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కలిగించాలని, బాల్యవివాహాల నిరోధక చట్టం- 2006ను గురించి వివరించారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్‌గా మనందరం కృషి చేయాలని, బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి, బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారం తెలియజేయాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తామని అంగన్వాడీ కార్యకర్తల చేత ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి సమావేశం నిర్వహించి కార్యకర్త విధుల పై సమీక్ష నిర్వహించి, నెలసరి నివేదికలను పరిశీలించి,పూర్తి చేయించి తీసుకున్నారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పేద ప్రజలకు విద్య, వైద్యం చేయడమే జార్జి మెమోరియల్ ట్రస్ట్ ధ్యేయం



### 320 మందికి కంటి పరీక్షలు చేయించిన ఘనత మా ట్రస్ట్ కే దక్కుతుంది

### జార్జి మెమోరియల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ తాతపూడి జయ సంతోష్ కుమార్

(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, డిసెంబర్ 26)

జార్జి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు విద్య వైద్యంపై సేవలందించడమే మా ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ తాతపూడి జయ సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం వెలిగండ్ల మండలంలోని గోకులం గ్రామంలో జరిగిన సేవా కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 3220 మందికి కంటి పరీక్షలు చేయించామని పేద విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగులు కిట్లు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ట్రస్ట్ ద్వారా ఐదు లక్షల 78,000 ఖర్చు చేయడం జరిగిందని కుమార్ వెల్లడించారు. ట్రస్టు అధ్యక్షులు దేవ సహాయం దాతృత్వం కలిగిన వ్యక్తిని కొనియాడారు. సహాయం చేయడమే మన లక్ష్యం సహాయం చేసిన వ్యక్తులు ఎవరో చెప్పకుండా చేసేదే హెల్ప్ అవుతుందని అనే వ్యక్తి దేవ సహాయం అని కుమార్ అన్నారు. రానున్న రోజుల్లో జార్జి మెమోరియల్ ట్రస్ట్ అంచలంచలుగా ఎదగాలని అనేక సేవా కార్యక్రమాలు చేసి ఎందుకు ముందుకు వస్తుందని కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజశేఖర్ పాస్టర్, పాడిబండ్ల ఏసుదాస్, పాస్టర్లు వాక్య ప్రదేశం చేశారు. ఈ కార్యక్రమంలో శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, పాస్టర్లు యోషీయా, యాకోబు జేమ్స్, బొజ్జ నరసింహ, సాల్మన్, ప్రసాద్, డక్లస్, పలు సంఘాల పాస్టర్లు, దైవ సేవకులు, దైవజనులు, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com